క్లుప్తంగా

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

లేపాక్షి: మండల కేంద్రంలోని కేజీబీవీలో 9వ తరగతి చదువుతున్న గంగోత్రి, శశికళ, లావణ్య, 6వ తరగతి చదువుతున్న అమృత రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ చాటారని స్పెషల్ ఆఫీసర్ నీలిమా తెలిపారు. ఈనెల 9,10,11 తేదీల్లో గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన పోటీల్లో వారు సత్తా చాటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

సాహస యాత్రకు విద్యార్థుల ఎంపిక

పెనుకొండ: పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు జాతీయ సాహస యాత్రకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కేశవరావు పేర్కొన్నారు. భారత రక్షణ, యువజన సర్వీసులశాఖ విభాగం తరఫున హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని హాట్‌కోటిలో పది రోజుల పాటు జరిగే వివిధ పోటీల్లో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లుగా ఉన్న తమ విద్యార్థులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి పర్యటన విజయవంతం చేయండి


చిలమత్తూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద బహిరంగ సభాస్థలిపై చర్చిస్తున్న నాయకులు

చిలమత్తూరు: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ నెల 22 నుంచి 26 వరకూ ఐదు రోజుల పాటు చిలమత్తూరు, లేపాక్షి మండలాల్లోని అన్ని పంచాయతీల్లో ప్రజలతో మమేకం కానున్నారు. సోమవారం మడకశిర నియోజకవర్గ పరిశీలకులు అశోక్‌కుమార్, మంత్రి వ్యక్తిగత సహాయకుడు చంద్రహాస్, నియోజకవర్గ నేత వేణురెడ్డి చిలమత్తూరు మండలంలో పర్యటించారు. సమన్వయంతో మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు

గోరంట్ల: మండల పరిధిలోని గుంతపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 23న ముక్కోటి ఏకాదశిని ఘనంగా నిర్వహించనున్నట్లు పుట్టగుండ్లపల్లి సర్పంచ్ నార్సిరెడ్డి తెలిపారు. ఉత్తర ద్వార దర్శనాన్ని శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు భక్తులకు కల్పిస్తున్నామన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

అమరాపురం: మండలంలోని పుల్లీకుంటలో గ్రామ స్వరాజ్య నిధి ద్వారా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను సోమవారం ప్రారంభించారు. ఇన్నాళ్లూ ఫ్లోరైడ్ నీటితో అవస్థలు పడ్డామని, ఇకపై తమ కష్టాలు గట్టెక్కాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున, ఏటీఎల్ సావిత్రి, సీడీసీ సభ్యులు, సీ.ఓ.చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

హిందూపురం టౌన్: బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్‌రెడ్డి, బీజేపీ మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు మహాలక్ష్మీ అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు.

బాడీ బిల్డింగ్ పోటీల్లో సత్తా


గోల్డ్‌మెడల్ అందుకుంటున్న ఆరీఫ్‌వుల్లా

హిందూపురం: రాజస్థాన్‌లోని జైపూర్‌లో వరల్డ్ ఫిట్‌నెస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన మిస్టర్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీల్లో హిందూపురం యువకుడు పి.ఆరీఫ్‌వుల్లా ప్రథమస్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్, ట్రోఫీలను అందుకున్నాడు. దేశ వ్యాప్తంగా 450 మంది బాడీబిల్డర్స్ పోటీపడగా 85 కేజీల కేటగిరిలో ఆరీఫ్‌వుల్లా గోల్డ్ మెడల్ సాధించాడు.

రూ. 25 లక్షల వరకు పెంపుపై సర్వత్రా హర్షం

- ఆరోగ్యశ్రీ పరిధి పెంపుతో పేదల వైద్యానికి మరింత భరోసా
- ఏమిచ్చినా జగనన్న రుణం తీర్చుకోలేమంటున్న జనం
- మరోసారి ఆశీర్వదిస్తామంటున్న ప్రజలు



పేదల వైద్యానికి మరింత భరోసా ఇచ్చేలా ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్ణయించడం చరిత్రాత్మక నిర్ణయమని అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పేదల పక్షాన నిలిచిన జగనన్న రుణం ఏమిచ్చినా తీర్చుకోలేమని అంటున్నారు.

సామాన్యులకు ఎంతో ఉపయోగం



వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఖరీదైన వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 25 లక్షలకు పెంచడంతో పేదలకు మరింత ధీమా కలుగుతోంది. మాలాంటి పేదలకు ఆరోగ్యశ్రీ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. ఏ జబ్బు వచ్చినా ఆరోగ్యశ్రీ ప్రాణం నిలుపుతోంది.

- వజన, కలిపి, రొద్దం మండలం

మా పాలిట దైవం జగన్



ఆరోగ్యశ్రీ సేవలను రూ.25 లక్షల వరకు రాష్ట్ర ప్రభుత్వం పెంచడం అభినందనీయం. ఇటీవల ఓ చిన్న ప్రమాదంలో నా కుతురు గాయపడింది. దాదాపుగా రూ.లక్ష వరకు ఆరోగ్య శ్రీ ద్వారా లబ్ధి చేకూరింది. ఎవరి దగ్గర అప్పు చేయకుండా ఆస్పత్రి నుంచి బయటకు వచ్చాము. మాలాంటి పేదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దేవుడి లాంటి వారే. ఆయనే మళ్లీ సీఎం కావాలి. - నాగమణి, కూలీ, పెనుకొండ

మరోసారి ఆశీర్వదిస్తాం



పేదల ఆరోగ్యానికి జగనన్న ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకూ వైద్య సేవలు అందిస్తామన్న ప్రకటన హర్షణీయం. కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ ఉచిత వైద్య సేవలను అందించడానికి చర్యలు తీసుకొచ్చి పేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చారు. పేదల ఆరోగ్యానికి కొండంత భరోసా కల్పించిన సీఎం వైఎస్ జగన్‌కు మళ్లీ మా దీవెనలు అందిస్తాం.

- వెంకటేష్ ,ఆర్ అనంతపురం, మడకశిర మండలం

ఆరోగ్యానికి భరోసా



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండలనే గొప్ప ఆలోచనతో ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు శ్రీకారం చుట్టారు. పేదల ఆరోగ్యంపై ప్రేమకు ఇదే నిదర్శనం. మన రాష్ట్రంతో పాటు బెంగళూరు, హైదరాబాద్, చెన్నై తదితర ప్రాంతాల్లోని కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యసేవలు అందిస్తుండటం పేదలకు వరమే. - భారతి, కేతేపల్లి, మడకశిర మండలం

పేదల గురించి ఆలోచించే సీఎం



ప్రజల ఆర్థిక ఇబ్బందులను గుర్తించి ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు వైద్య సదుపాయాలను కల్పించి అన్ని రకాల వ్యాధులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేర్చిన సీఎం జగనన్నకు కృతజ్ఞతలు. నాకు తెలిసి దేశంలోనే పేదల గురించి ఇంతగా ఆలోచించే సీఎం మరొకరు ఉండరు. జబ్బు వచ్చి ఆపరేషన్ చేయించుకున్న తర్వాత విశ్రాంతి సమయంలో ఆ కుటుంబం ఇబ్బందులు ఎదుర్కోకుండా ఆరోగ్య ఆసరా కింద ఆర్థికసాయం అందించడం హర్షణీయం.

- జ్యోతి, కేతేపల్లి, మడకశిర మండలం

ఎంతో గొప్ప ఆలోచన



ఆరోగ్య శ్రీపథకం ద్వారా ఎన్ని లక్షలు ఖర్చు అయిన పేదలకు ఉచితం వైద్యం అందించాలన్న ఆలోచనతో జగనన్న తీసుకొన్న నిర్ణయం అభినందనీయం. ఏ ప్రభుత్వం ఇలాంటి గొప్ప పథకాన్ని అమలు చేయలేదు. అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందే విధంగా ఆరోగ్య శ్రీ కింద ఏకంగా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు కల్పించడాన్ని స్వాగతిస్తున్నాం. జగనున్నకు మళ్లీ మద్దతుగా నిలుస్తాం. - హిమంత్‌రాజు, హరేసముద్రం, మడకశిర మండలం

పేదోడి ప్రాణం పదిలంగా ఉన్నట్టే



పెద్దాస్పత్రుల్లో వైద్యం మాలాంటి పేదలు ప్రాణాలపై ఆశలు వదులేసుకునేటోళ్లం. రాజశేఖర్‌రెడ్డి సారు సీఎం అయ్యాక మాకు వైద్యం ఉచితంగా దొరికింది. ఆయన కొడుకు సీఎం అయిన తర్వాత కూడా రూ.5 లక్షలు వరకూ వైద్యసేవలు కల్పించారు. ఇప్పుడు దాన్ని ఏకంగా రూ.25 లక్షలకు పెంచడం అంటే పేదోడి ప్రాణం పదిలంగా ఉన్నట్టే.

- నరసింహప్ప, మరవకొత్తపల్లి, చిలమత్తూరు మండలం

నిర్ణయాల అమలు జగనన్నకే సాధ్యం



వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద చికిత్స వ్యయ పరిమితి రూ. 25 లక్షలకు పెంచడం పేద ప్రజలకు వరం. ప్రతి కుటుంబానికి స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీతో సామాన్య ప్రజలు నేరుగా ఉచితంగా వైద్య సేవలు పొందడానికి అవకాశం ఉంటుంది. ఇలాంటి విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని వాటిని కచ్చితంగా అమలు చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే సాధ్యమవుతుంది.

- నాగమ్మ, కల్లూరు, లేపాక్షి మండలం

ఏమిచ్చి రుణం తీర్చుకోగలం



ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచడమంటే పేదల ప్రాణాలను నిలబెట్టినట్లే. మన రాష్ట్రంలోనే కాదు కర్ణాటక, తెలంగాణ, తమిళనాడులోని కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ వైద్యసేవలు అందించేలా చేస్తుండటం గొప్ప విషయం. పేదల పక్షాన నిలుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఏమిచ్చి ఏము రుణం తీర్చుకోగలము? ఇంటి పెద్ద కొడుకులా అన్నీ ముఖ్యమంత్రి చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన్ను మరోసారి ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నాము.

- గీతమ్మ, మరువకొత్తపల్లి, చిలమత్తూరు మండలం

ఇక ఏ భయమూ ఉండదు



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని దేశంలోనే మొట్ట మొదటిగా ప్రారంభించి పేదలకు న్యాయం చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగనన్న మాలాంటి నిరుపేద కుటుంబాల వారికి కార్పొరేట్ స్థాయిలో పైసా ఖర్చు లేకుండా రూ.వెయ్యి నుంచి రూ.25 లక్షల వరకూ ఉచితంగా వైద్యాన్ని పొందేలా చేస్తుండటం హర్షణీయం. నిజంగా ఇలాంటి ముఖ్యమంత్రికి ఎల్లప్పుడూ రుణపడి వుంటాము. పెద్ద రోగం వచ్చినా వైద్యానికి ఇబ్బంది లేదు.

- రాజు, తమ్మదేపల్లి, అమరాపురం మండలం

ఇది చరిత్రాత్మక నిర్ణయం



ప్రభుత్వం మాలాంటి నిరుపేదల కోసం ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ పథకం ఎంతో భరోసా కలిగిస్తోంది. రూ.5 లక్షల నుంచి ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షల వరకు పెంచడం చరిత్రాత్మక నిర్ణయం. దీని వల్ల మాలాంటి నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చినట్లే. ఇలాంటి సంక్షేమ పథకాలు గతంలో ఎన్నడు చూడలేదు. సీఎం జగన్ పేద ప్రజల కోసం చేస్తున్న సేవలు ఎప్పటికి మర్చిపోము.

- లక్ష్మమ్మ, ఫకారం, గుడిబండ మండలం

ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట


మున్సిపల్ ఆఫీసులో వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, కమిషనర్ ప్రమోద్‌కుమార్

హిందూపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. సోమవారం వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందటం ఎలా అనే కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారాన్ని మున్సిపల్ ఆఫీసులో ఏర్పాటు చేయడంతో అందరూ వీక్షించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచి పేదల ఆరోగ్యానికి మరింత భరోసా కల్పించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, వైస్ చైర్మన్లు జబీవుల్లా, బాలరామిరెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జున, మారుతీరెడ్డి, మల్లికార్జున గౌడ్, నాగమణి, రోషన్‌అలీ, గిరీష్, ఆయూబ్, జయరాములు, ఇర్షాద్ అహ్మద్, ఆసీఫ్, ముస్తాక్, షాజియ, షఫీ, దాదు, హబీబ్, మల్లిక, కవిత, తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం పరిధిని రూ.25 లక్షలకు పెంచి పేదలకు మరింత చేరువయ్యేలా నిర్ణయించారని ఎంపీడీఓ మునిస్వామి, ఎంపీపీ ఈరన్న తెలిపారు. సోమవారం ఆరోగ్యశ్రీ పథకాన్ని రెండో ఫేజ్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, ఎంపీపీ కృష్ణమూర్తి, ఎంపీటీసీలు, ఎంపీడీఓ మునిస్వామి, ఈఓఆర్డీ నాగముని తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మళ్లీ బుద్ధిచెప్పండి

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

హిందూపురం: ప్రజా సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేయాలంటే అది ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని హిందూపురం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్.దీపిక అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా హిందూపురం పట్టణ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ రహమత్ బీ, 11వార్డు ఇన్‌చార్జి డిష్ చాంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా 11వార్డులో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.20.69 కోట్లు, 12వార్డులో మొత్తం రూ.16.10 కోట్లు ప్రజలకు లబ్ధిచేకూరిందన్నారు. అనంతరం డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. సమన్వయకర్త టీఎన్.దీపిక మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వందల కొద్ది అమలు కాని హామీలు ఇవ్వడం గెలిచాక మేనిఫెస్టోను మాయం చేయడం టీడీపీకి పరిపాటిగా మారిందన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చెప్పిందే చేస్తారని, చేసేదే చెప్తారన్నారు. ఇచ్చిన హామీలన్నీ దాదాపుగా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని కొనియాడారు. 2024 ఎన్నికలకు చంద్రబాబు మళ్లీ బూటకపు హామీలతో వస్తున్నాడని, మాయమాటలు, అబద్ధాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడన్నారు. మరోసారి ఆయనకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఒక అన్నలా, తమ్ముడిలా, కొడుకులా కష్టసుఖాల్లో అండగా ఉన్న జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరాంరెడ్డి, పట్టణ ఏ, బీబ్లాక్ కన్వీనర్లు సాధిక్, నరేష్, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు రోషన్‌అలీ, మల్లికార్జున, నాగేంద్రమ్మ, షాజియ, నాయకులు దాదు, నాగరాజు, బాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఫరూఖ్, కో ఆప్షన్ మెంబర్ కాంతమ్మ, సమీవుల్లా , మస్తాన్, సహేరాభాను, రియాజ్, 12వ వార్డు నాయకులు జబివుల్లా, సర్దార్, జహీర్, జావిద్, షాజహా, అతావుల్లా, మున్నీర్ తదితరులు పాల్గొన్నారు.



మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టిఎన్.దీపిక

మడకశిరరూరల్: మండల పరిధిలోని కదిరేపల్లి గ్రామ సచివాలయం వద్ద సోమవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కదిరేపల్లి గ్రామ సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధికి సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అర్హులందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తూ మంచి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సేగౌడు, ఎంపీటీసీ నరసింహమూర్తి, తాలుకా బూత్ మేనేజర్ సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ మూర్తి, మండల ఎస్సీ సెల్ నాయకులు జమ్మానిపల్లి మూర్తి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్, మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, విశ్రాంత ఆర్మీ ఉద్యోగి మూర్తి, వివిధ కమిటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్, వెంకటరమణ, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అగళి: మండల పరిధిలోని ఆర్‌జీపల్లి గ్రామ సచివాలయం వద్ద సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు సంక్షేమ పథకాల ద్వారా జరిగిన లబ్ధికి సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి, జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సన్నమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాసులు, మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను సరిచూసుకోండి

- ఎమ్మెల్యే శంకరనారాయణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

పెనుకొండ: ఓటరు జాబితాలను సరిచూసుకోవాలని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం సోమందేపల్లి, రొద్దం మండలాలకు సంబంధించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు జాబితాలకు సంబంధించి ఓటరు నమోదు, తొలగింపు, చేర్పులు, కూర్పులను అధికారులు చేపట్టారన్నారు. అయితే గ్రామస్థాయి వారీగా ఓటర్లు తగిన విధంగా ఉన్నారా? లేదా? అందులో ఏమైనా తప్పులు జరిగి ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సవరణ ప్రక్రియ చేపట్టాలన్నారు. తమ దృష్టికి సైతం లోపాలను తీసుకువస్తే తగిన చర్యలు చేపడుతామన్నారు. మరోసారి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేయాలన్న లక్ష్యంతోనే ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలన్నారు. జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, చంద్రబాబు వస్తే సంక్షేమ పథకాలు రద్దు చేయడం ఖాయమన్న విషయాలన్నిటినీ ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో తిమ్మయ్య, నారాయణరెడ్డి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీఎల్‌ఓలతో సమీక్ష

పరిగి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో తహసీల్దార్ సౌజన్యలక్ష్మి ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి తగిన సూచనలు, సలహాలిచ్చారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడదాం

హిందూపురం అర్బన్ : ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో ప్రజల్లో అవగాహన కల్పించేలా సోమవారం విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఈఈ భూపతి, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

రొళ్ల: మండల పరిధిలోని దొమ్మరహట్టి సమీపంలోని అంబేడ్కర్ బాలుర రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ఆవరణలో సోమవారం సాయంత్రం క్రీడా కారులను సన్మానించారు. ప్రిన్సిపాల్ మైలారప్ప మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో వివిధ విభాగాల్లో పాఠశాల విద్యార్థులు పృథ్వీ, శ్రవణ్, చందు, సాయిచరణ్‌తేజ, చంద్రానాయక్, నవీన్, కార్తీక్, విలియమ్, గోపి, అశోక్, ప్రణీత్ సత్తాచాటారన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వారిని అభినందించింది.

మాస్టర్ ట్రైనర్‌గా నరేష్‌కృష్ణ

చిలమత్తూరు: సార్వత్రిక ఎన్నికల జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్‌గా ఎంపీడీఓ నరేష్‌కృష్ణ ఎన్నికయ్యారు.ఆయన పోలీస్ పర్సనల్, సీనియర్ పోలీస్ సెక్యూరిటీ ప్లానింగ్ విభాగంలో మాస్టర్ ట్రైనర్‌గా వ్యవహరించనున్నారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఉత్తర్వులు విడుదల చేశారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

పెనుకొండ రూరల్: మండలంలోని కురుబవాండ్లపల్లి, చిన్నపరెడ్డిపల్లి, మునిమడుగు గ్రామాల్లోని పోలింగ్ బుత్‌లను డీఎస్పీ హుస్సేన్ పీరా సోమవారం పరిశీలించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

పెనుకొండ: జాతీయస్థాయి కరాటే పోటీల్లో పెనుకొండ ప్రగతి, గ్లోబల్‌జెన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ నెల 17న కర్ణాటక రాష్ట్రం బెంగళూరు సీఎంఏ గ్రాండ్ ఫంక్షన్‌హాల్లో జరిగిన జాతీయ కరాటే పోటీల్లో విద్యార్థులు తన్మయ, సాయిశృతి, హన్వేష్‌రాయుడు, రాఘవ, ప్రతీక్, వైష్ణవి పాల్గొని పతకాలు సాధించినట్లు కరస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు.

వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి

- తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో భక్తుల సందడి

సాక్షిబృందం: సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. నాగుల కట్ట వద్ద పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు.


హిందూపురం: నాగులకట్ట వద్ద దీపాలు వెలిగించి క్షీరాభిషేకాలు చేస్తున్న భక్తులు


హిందూపురం: అలంకరణలో సప్తఫణి సుబ్రహ్మణ్యస్వామి


నాగలమడకలో అలంకరణలో అంత్య సుబ్రహ్మణ్యస్వామి


పెనుకొండ: సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవ విగ్రహం ఊరేగింపు


నీలకంఠాపురంలో స్వామి వారిని ఊరేగిస్తున్న దృశ్యం